"నువ్వు చదివేవా?" విసుగ్గా పుస్తకాన్ని విసిరేస్తూ అడిగింది—దమయంతి.

"ఆ వీక్లీయా?" ఎదురు ప్రశ్న వేసింది ఆమె స్నేహితురాలు ప్రభావతి.

"కాదు—ఆ పుస్తకంలోనే 'చిరుదీపం నీ పేరేమిటి?' అనే కథ ఉంది. . .అది. . ."

"ఆహా! చదివాను—ఏం—ఎందుకు? కొంపతీసి హీరోయిన్ 'మవున మోహిని' నువ్వేనా ఏమిటి?"

"ఛ! నోర్మూయ్ వెధవ్వేళాకోళమూ నువ్వూను..." 'రాజారావు'కి ఉత్తరం రాయాలి మనం."

"ఆయనగా రెవరు? పానకంలో పుడకలా!"

"ఆ కథ రాసినతను".

"వోహో, రచయిత పేరా?"

"అవును, ఆ కథ మీద నీ అభిప్రాయమేమిటి?"

"సింప్లీ మార్వలెస్."

"నాకు నచ్చలేదు."

"అది తెలుస్తూనే ఉందిలే. . . ఏం నచ్చలేదు నీకు దాన్లో?"

"మవున మోహిని కారెక్టర్."

"అందుకేగా రచయిత చివరకు ఆవిణ్ణి చంపేసింది!"

చూసి ఆశ్చర్యపోయారు వాళ్ళిద్దరు. అతను ఈ వూళ్ళోనే, వాళ్ళుండే పేటలోనే ఉంటున్నాడు.

ఈ రోజుల్లో రెండు కథలు అచ్చయితేనే తనేదో పెద్ద రచయితలా డబ్బా వాయించుకునే వాళ్ళున్న ఈ కాలంలో ఇటువంటి వా ళ్ళుండడం ఆశ్చర్యమే మరి!

* * *

అది. . .రాజారావు ఇల్లు. . .

"రండి. . .నేనే రాజారావుని..." స్నేహితురాళ్ళిద్దరినీ ఆహ్వానించా డతను.

వాళ్ళిద్దరూ లోపల కెళ్ళారు. పరిచయం చేసుకున్నారు.

"కూర్చోండి—ఏం పనిమీా దొచ్చారు?"

"వూరికే. . . మిమ్మల్ని కలుద్దామని..." దమయంతి సమాధానం.

"సంతోషం—కాని నే నంత గొప్పవాణ్ణి మాత్రం కాదు."

కాస్సేపు అవీ ఇవీ. . .ఎవరెవరు ఏ ఉద్యోగాలు చేసేది చెప్పుకున్నారు. రాజారావు ఎన్ని రచనలు చేసింది, ఏయే పత్రికలలో అచ్చయింది మొదలైన వివరాలు అన్నీ అడిగారు.

# చిరుదీపం నీ పేరేమిటి?

"అలా చంపడమే నచ్చలేదంటున్నాను."

"అదేం?"

"శీలం చెడిపోయిన ఆడది ఇక ఈ లోకంలోనే బతకలేదా? ఆమె జీవితానికి ముగింపు మరణమేనా?"

"అనే కదా రచయిత రాసింది."

"సర్లే, రాజారావు అలానే రాశాడు—మరి నీ ఉద్దేశమేమిటి?"

"కథ బాగుందన్నాక కూడా సమస్య మీద నా అభిప్రాయం అడగడం ఏమాత్రం సముచితంగా లేదు."

"నువ్వో మొద్దువి—పాత చింతకాయ పచ్చడి ఆలోచన్లే గాని కొత్త భావాల పరిధిలోకి తొంగి చూద్దామని ఒక్కసారికూడా అనుకోవు కదా—నా ఉద్దేశమేమిటో తెలుసా. . ."

"తల్లీనీ ఉద్దేశాలు, ఆలోచన్లతో నే నేకీభవించలేను. వాదించలేను. నీకంతగా ఉత్సాహంగా ఉంటే ఆ రచయితనే కలుసుకో. . ."

"అందుకే రాజారావుకి ఉత్తరం రాయాలి అంటున్నా. . .కాని ఎలా?"

"ఎలా ఏమిటి. . .ఇదేదో సూర్యుడి మీద మనిషి కాలు ఎలా మోపాలా అన్న సమస్యలా. . ఏంపుల్... ఒక రిప్లయి కార్డు రాస్తే ఆ పత్రికవాళ్ళే అడ్రసు ఇస్తారు. . ." ప్రభావతి చెప్పింది.

\- \- \-

పత్రిక వాళ్ళు పంపిన రాజారావు అడ్రసు

ఆకస్మాత్తుగా అడిగాడు రాజారావు.

"మీారు ఏమీా అనుకోనంటే ఒక ప్రశ్న..."

వీళ్ళు ఆశ్చర్యపోయారు—

'తామే ఏదో అడగాలని వస్తే, ఇతనే ఏదో అడుగుతానంటాడేమిటి?!'

"అడగండి."

"మీారు నన్నేదో అడగాలని వచ్చారు. కాని ఎందుకనో అడగలేక పోతున్నారు. అందుకే మన మధ్య సంభాషణ పేలవంగా సాగుతూంది—అవునా?"

"అవునండి—నిజమే."

"అయితే ఇంకేం—నిర్భయంగా అడగండి."

"మీా 'చిరుదీపం నీ పేరేమిటి?' కథ చదివాం. మాకు నచ్చింది."

"కృతజ్ఞుణ్ణి. . ."

"కాని. . ."

"కాని. . . ఫర్వాలేదు—చెప్పండి."

"మవున మోహినిని అలా చంపేయడం బాగుండలేదు."

"ఎందుకని?"

"శీలం పోగొట్టుకున్నంత మాత్రాన స్త్రీ చనిపోవాలా. . ."చాలా తీక్ష్ణంగా ఉంది దమయంతి గొంతు.

ఆమె ప్రశ్న నర్థం చేసుకున్నా డతను. అయినా ఆమెతోటే చెప్పించాలనుకున్నాడు.

"అంటే. . .!"

"అంటే. . . చావు తప్ప వేరే గత్యంతరం లేదా?

ఆమె పెళ్ళి చేసుకోవడానికి అనర్హురాలా? లేకుం
పెళ్ళి చేసుకోకుండా బతక లేదా. . . నా స్నేహి
రాలు ఒకామె ఉంది— ఆమె ఒక వెధవని పె
గాడని తెలియక అతని కల్లబొల్లి కబుర్లకు పా
పోయి ప్రేమించింది. అతను ఆమెతో తన
సరాన్ని గడుపుకున్నాక పలాయనం చిత్తగించా
ఆమె మొదట్లో భయపడింది. . . తర్వాత మొ
ధైర్యంతో. . .ఇప్పుడు దర్జాగా ఉద్యోగం చే
కుంటూంది. . . దీని కేమంటారు?"

"అభినందించాల్సిన విషయమే. అయితే
విషయం చెప్పండి."

"ఏమిటది?"

"ఆమె అలా మోసపోయిందని ఆమె చుట్టూ
ఉన్న మనుషులకు తెలుసా?"

"తెలీదు—"

"అదే అసలు కావల్సింది. . . ఆమె గురిం
ఎవరికీ తెలియక పోవడం వలన ఆమె నిర్భయం
బతికేయ గలుగుతూంది. కాని మవున మోహి
అలా క్కాదే. . . కాకుల్లా పొడిచే మనుషుల మధ
ఆమె బతికింది. పోనీ ఆమె ఎక్కడికైనా పారిపో
ఉద్యోగం దొరుకుతుందనే గారంటీ లేదు. . .అం
కాదు—ఆమెను జీవితాంతం వెన్నాడే నీడలా చే
పొరపాటుకి గుర్తుగా మిగిలి పోయిన 'గర్భం'!
ఇప్పుడు చెప్పండి. . . మవున మోహిని ఆత్మహ
చేసుకోవడం న్యాయం అవునో కాదో. . ."

"ఏమైనప్పటికీ ఆమెను చంపకుండా ఉం
ల్సింది." దమయంతి ఇంకా తన వాదనను విడలేద

"మీారు నేను ఆమె కేదో అన్యాయం చేసినట
మాట్లాడుతున్నారు. సమాజం పరిస్థితి. . .ద
న్యాయాన్యాయాల దృక్పథం ఎలా ఉందో గమనించ
లేదు మీారు. . . రచయితగా నా బాధ్యత
స్థితులని ప్రతిబింబించడం. . . అవునా?"

"అవ్వచ్చు. . .సమస్యలకి పరిష్కారం చూ
చాల్సిన బాధ్యత కూడా మీా మీాద ఉందనుక
టాను" అం దామె.

"తప్పకుండా. . . కాని సమస్యల స్వరూపా
పరిశీలించకుండా, వాటి స్వభావాన్ని పాటకుల ముం
ఉంచకుండా పరిష్కారం జోలికి వెళ్ళడం అం
మంచిది కాదని నా ఉద్దేశం."

"అంటే. . ."

అప్పటివరకు మవునంగా ఉండి వీళ్ళిద్ద
సంభాషణను పరిశీలిస్తున్న ప్రభావతి అడిగింది.

"ఏముంది?. . .సమస్య తీవ్రతను ముం
చెప్పాలి. తర్వాతే దానికి పరిష్కారం. . .ఉదాహరణకి
మవున మోహిని 'ఆత్మహత్య' కొంతమం
ఆమె పిరికిదని అనిపించినా, ఎక్కువ మందికి మాత్ర
సానుభూతి కలుగుతుంది. 'అయ్యో, పాపం
అనుకుంటారు. తర్వాత రచనలో అటువం
పాత్ర చనిపోవాలని నిర్ణయించుకుని కూడా చనిపో
ముందు వివేకంతో ఆలోచించి నిబ్బరం
బతకడానికి నిర్ణయించుకున్నట్లు చిత్రిస్తే పాఠకు
బాగా రిసీవ్ చేసుకుంటారని నా అభిప్రాయం."

"ఫైన్" అంది ప్రభావతి.

దమయంతి మాత్రం అతని మాటలు బాగా




ఉన్నప్పటికీ విశ్వసించలేకపోతూంది.

అది గమనించాడు రాజారావు.

"ఇంతవరకు వచ్చాక దాయటం ఎందుకు?— మనుమోహిన పాత్ర నిజంగానే ఉంది." బాంబు పేల్చిన ట్లన్నాడు.

"నిజం!" ఆశ్చర్యపోతూ అడిగారు ఇద్దరూ. తర్వాత మెల్లగా అంది దమయంతి.

"మీ రా పాత్రను కల్పించి రాశారేమో అనుకున్నాం."

"కాదు—ఆమె కథ నన్ను కదిలిస్తేనే నే నా కథ రాశాను. . . కాని ఆమె—కథలో రాసినట్లుగా చచ్చిపోలేదు. . ." ఆగాడు రాజారావు.

"మరి!" ఇద్దరూ ఒకేసా రడిగారు.

"మీరే వూహించండి—ఆమె అసలు ఏం చేసి ఉంటుందో?"

"బహుశా ఏ ఉద్యోగం చేసుకుంటూనో ఉండి ఉంటుంది."

తల అడ్డంగా వూపాడు.

"పోనీ. . . ఏ చీకటి మూలల్లోనో వేశ్యగా దుర్భరమైన దారిద్ర్యాన్ని అనుభవిస్తూ కాలం గడుపుతూందేమో?"

"లేదు. . ."

"అయితే పెళ్ళి చేసుకునుండవచు—ఏ ఆదర్శ యువకుడో కలిస్తే!" ప్రభావతి అంది.

"ఆహా! అంత ఆదర్శ యువకులు కూడా ఉంటారా ఈ మగాళ్ళలో" మగాళ్ళమీదున్న అసహ్యాన్ని వెళ్ళగక్కుతున్నట్లున్నాయి ఆ మాటలు. అవి దమయంతివి . . ."

ఎందుకుండరు?— అలా ఉండకపోతే మనుమోహిని పెళ్ళెలా చేసుకుంటుంది? రాజారావు అన్నాడు.

"అయితే మనుమోహిని పెళ్ళి చేసుకుందా?!" దమయంతి అడిగింది.

"అవును. . .అయితే కథలలాగానే ఆమె చనిపోవాలని నిర్ణయించుకుంది. అంత పనీ చేసింది కూడా కాని సముద్రంలో కొన వూపిరితో ఉన్న ఆమెను ఒక యువకుడు రక్షించాడు. ఆమె కథ విన్నాడు. . . కరిగిపోయాడు. అభ్యంతరం లేకుంటే ఆమెను వివాహమాడతా నన్నాడు. గత చరిత్రను కడిగేసి పునర్జీవితాన్ని ప్రసాదిస్తానన్నాడు. ఆమె ముందు ఒప్పుకోలేదు — తర్వాత్త భవిష్యత్తులో ఏవైనా కలతలు రావచ్చనే ఉద్దేశంతో. నిజంగానే అలా జరిగితే ఆమె జీవితం ముక్కలు చింపిన విస్తరే అవుతుంది. . .ఇంతకు ముందు కంటే మరింత పతనం అవుతుంది. . .అందుకే ఆమె 'పెళ్ళి' విషయాన్ని సాగదీసింది. కాని అతను 'హామీ' ఇవ్వడంతో అతని చేయి అందుకుంది.'

ఏదో కలలో ఉన్నట్లు విన్నారు అదంతా వాళ్ళు...

ఇదంతా మీకేలా తెలుసు' అడుగుదామనుకుంది దమయంతి.

అంతలో గుమ్మం దగ్గర అలికిడయితే అటు చూశారు. చేతిలో కూరగాయలు సంచీతో ఒక స్త్రీ ఇంటల్లోకి వస్తూంది.

"నా భార్య. . .పేరు మనుమోహిని" అంటూ పరిచయం చేశాడు వచ్చినామెని.

వాళ్ళు షాక్ తిన్నట్లయ్యారు!

ఆమె నవ్వుతూ నమస్కరిస్తుంటే, అచేతనంగా ఉండిపోయారు. వాళ్ళ జీవితంలో అంత ఆశ్చర్యాన్ని ఎప్పుడూ అనుభవించి ఉండరు.

వాళ్ళెవరు, ఎందుకొచ్చింది చెప్పాడు రాజారావు భార్యతో.

ఆశ్చర్యంలోంచి మెల్లగా తేరుకున్న దమయంతి అనుమానం వ్యక్తం చేసింది. . .

"అంటే. . ."

"ఏముంది—మధువనమోహినిని నేనే పెళ్ళి చేసుకున్నాను—"

అది నిజమని నమ్మలేక పోతున్నారు.

కాని అతని కంఠంలోని నిజాయితీ నమ్మమని చెబుతూంది. మధువనమోహిని కూడా 'అది నిజమే' అన్నట్లుంది.

"మీ భార్యా భర్తలిద్దరికీ మా అభినందనలు... మీలాంటి మనుషులు అరుదు." దమయంతి అంది.

"కృతజ్ఞతలు..."

"చిన్న అనుమానం. . ." ప్రభావతి.

"ఇప్పటివరకు మన సంభాషణ అంతా అలానే గడిచింది—ఇది కూడా అలానే తప్పదు."

"మీరు నిజ జీవితంలో ఇంత సాహసం చేసి కూడా కథలో మధువనమోహిని ఆత్మహత్య చేసుకున్నట్లు రాశారేం?"

"మంచి అనుమానమే వ్యక్తపరిచారు—

మీలాంటి స్త్రీలంతే ఫర్వాలేదు — చదువుకున్నారు, ఉద్యోగం చేసుకుంటున్నారు—సమాజం ఏమిటో మీకు తెలుసు. కాని కొంత మంది యువతులకి చదువుకొన్నా లోకం తీరేమిటో తెలీదు. యౌవనంలో కొన్ని ఆకర్షణలకి లొంగిపోతూంటారు. కొంత మంది యువకులు విసిరే వలల్లో చిక్కుకు పోతారు. పెళ్ళి సమస్య వచ్చేటప్పటికి గాని తెలియదు వాళ్ళెంత పొరపాటు చేసిందీ. ఇక తమ భవిష్యత్తు ఏమిటో. . .అందుకే అటువంటి విషమ పరిస్థితుల్లో వాళ్ళు ఇరుక్కోకుండా ఉండడానికి ఆ కథ రాశాను. ఆ కథ చదివిన వాళ్ళెవరయినా మధువనమోహిని చని పోవడానికి దారి తీసిన పరిస్థితులు చూసి భయపడి పెళ్ళి కాకుండానే తమ శరీరాన్ని అర్పించుకోవడం గురించి కనీసం ఆలోచిస్తారని నా ఉద్దేశం. . ."

"మీ ఆదర్శానికి నా జోహార్లు. . . మీరు మధువనమోహినిని చంపడం మగవాడిగా మీ ఆధిక్యతను నిరూపించుకోవడానికి గాని, లేదా రచయితగా మీ అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి గాని అలా చేశారని అపార్థం చేసుకున్నాను. నన్ను క్షమించండి." దమయంతి ముఖంలో పశ్చాత్తాపం ఉంది.

"ఫర్వాలేదు లెండి! దీనిలో క్షమించడానికేముంది? న న్నర్థం చేసుకున్నారు—అది చాలు."

"వస్తామండి—"అంటూ లేచారు వాళ్ళిద్దరూ.

"మంచిది."

వాళ్ళిద్దరూ కదిలారు. వాళ్ళతోపాటే రాజారావు. గేటు దాటి వెళ్ళిపోయారు—వాళ్ళు.

ఏదో జ్ఞాపకం వచ్చిన వాడిలా 'దమయంతి'ని వెనక్కి పిలిచాడు.

ఆమె ఒక్కతే వచ్చింది— ప్రభావతి అక్కడే ఆగిపోవడంతో.

"ఇంతవరకూ అన్నీ నన్నే అడిగారు. మిమ్మల్ని ఒకే ఒక ప్రశ్న అడుగుతాను. మీ రేమాత్రం బాధ పడకుండా ఉండాలి. . . మీ సమాధానం మాత్రం ఎప్పటికీ నా మనసులోనే ఉంటుందని మీరు గుర్తుంచుకోవాలి. ."

గుర్తుంచుకోవాలి. ."

"అలాగే" అం దామె. ఎందుకనో ఆమె గొంతు వణికింది.

"ఇందాక మన సంభాషణలో మీ 'స్నేహితురాలి' గురించి చెప్పింది మీ కథే కదు!"

సూటిగా ఆమె కళ్ళలోకి చూస్తూ అడిగాడు.

ఆమె ముఖంలో రంగులు మారాయి. కళ్ళలో తడి.

"అవును! మధువనమోహినికి, నాకు పోలిక లున్నాయ్. అయితే మధువనమోహిని అదృష్టవంతురాలు... నేను. ."ఆమె ఇక మాట్లాడలేక పోయింది. తల వంచుకుని గబగబా అడుగులు వేసుకుంటూ వెళ్ళి పోయింది.

ఆమె వెళ్ళిపోతుంటే అనుకున్నాడు రాజారావు— 'ఆమె ననవసరంగా ఎందుకా ప్రశ్న అడిగానా' అని. అడగడం ఒకందుకు మంచిదే అయింది. లేకుంటే— 'ఆమె ఆ కథ చదవగానే అంత 'రియాక్షన్'కు ఎందుకు లోనయింది' అని జీవితాంతం ఆలోచిస్తూనే ఉండేవాడు. ✱

# రచనలు: ప్రయోజనం

"త్రీ చీర్స్" అంటూ గ్లాసులు టకటక లాడించారు వారు. గ్లాసుల్లో ద్రవం బుసలు కొడుతూంది. తలో గ్లాసు ఎత్తి మెల్లగా పెదవులకు తాకించారు. ద్రవం గొంతులో మెల్లగా జారుతుంటే... చల్లగా మంటగా— హాయిగా ఉంది.

అది కాక్టైలో, కుక్క టైలో ఏదైనా కావచ్చు. కాని అక్కడ కూర్చున్నవారు పదిలోపే. వారి ముందు టేబిల్‌మీద ఉన్నవి—బీరు కాయలో, రమ్ము కాయలో ఏదైనా—ఉల్ఫాగా దొరికినవి మాత్రం కాదు. తాగుతున్న వాళ్ళు—పరుల చెమటను పిండి సొమ్ము చేసుకుంటున్న బిజినెస్ మాగ్నెట్స్ కారు. అది పలు నక్షత్రాల హోటలూ కాదు. అందులో కూర్చున్నవారు—ఒకరు టైపిస్టు రామారావయితే, మరొకరు గుమాస్తా గురునాథం, ఇంకొకరు ప్యూను సూర్నారాయణ. అంతా ఇలాటి 'మధ్య తరగతి కుటుంబీకులం' అని చెప్పుకునే అడుగు తరగతి మనుషులే! ఒక జూనియార్ వెంకట్రావుకి ప్రథమ సుపుత్ర జననం అని టెలిగ్రాం వస్తే— జీతాల్రోజున అతని భరతం పట్టి—తోటి వాళ్ళు 'మందు పార్టీ' చేయించుకుంటున్నారు.

ఇలాంటి సన్నివేశాలూ, సందర్భాలూ నేటి కథల్లో కో—కొల్లలుగా కనిపిస్తున్నాయి. 'మందు' మాట ఎత్తుకోందే ముందు మాట తోచడం లేదు కాబోలు నేటి రచయితకి! ఏమైనా అంటే—'చుట్టూ ఉన్న సమాజానికి ప్రతిబింబంగా ఉండాలి రచనలు' అంటూ మన నెత్తిన ఇన్ని సిరా నీళ్ళు జల్లుతాడు. పూర్వం ఒక 'దేవదాసు'నే ఎరుగుదుం. కానీ నేడు ఇంటింటా దేవదాసులే అనే భ్రమ కలుగుతూంది!—ఈ రచనలు చదువుతూంటే.

రచయిత సమాజానికి వెన్నెముక వంటి వాడు కదా. తన రచనల ద్వారా సమాజానికి స్ఫూర్తీ—పుష్టి కలిగించి సర్వతోముఖంగా అభివృద్ధి పొందేలా చేసే శక్తి అతడికే ఉంది అని గదా మనం నమ్మేది. అలాగని రచయితను వేదాలు వల్లించమనీ, పురాణాలు పురిపెట్ట బట్టమని—శ్రీరంగ నీతులు వ్రాయమని కాదు అర్థం—కాని—మందు పార్టీలూ, కామ ప్రకోపాలూ—క్రిందు మీదు కావటాలు—తిరుగుబాట్లు తప్ప మరి కథా వస్తువులు దొరకవా?

దానవత్వం నుంచి మానవత్వానికీ — ఆపైన దైవత్వానికి దారి చూపేవి—మంచి రచనలూ, రచయితలే కదా!

శరత్ వ్రాసిన దేవదాసులో—అతడ్ని మనం తాగు బోతుగా మాత్రమే గాక — అతడిలోని మానవత్వం—ప్రేమించడంలోని దైవత్వం సాక్షాత్కరింపజేస్తాడు శరత్. ఆ పాత్రకి తాగుడు ఆలంబన తప్ప—అదే పరాకాష్ఠ కాదు కదా. కాని—నేటి శతాధిక రచనల్లో—తాగుడును — ఏదో ఇంటి కొచ్చే అతిథులకు కాఫీ ఇచ్చే విధంగానో లేక—యాథాలాపంగా కాఫీ హోటల్‌కి స్నేహితుల్తో—'ఏ మేటర్ ఆఫ్ కోర్స్' గా చిత్రీకరిస్తున్నారు. దీనికి భార్యల ప్రోత్సాహం కూడా ఉన్నట్లు ఇంకొన్ని రచనలు!

## ఇదీ సంగతి

ఆంధ్రదేశంలో ఏ ఇంటికెళ్ళినా, లేక ఏ స్నేహితుల్ని కలిసినా తాగమంటారు కాబోలు—అనే భీతి కలుగుతూంది నాలాంటి వాండరికి ఈ రచనలు చదువుతూంటే! ఇదేనా మన సమాజం? వీరేనా మన వారు? మనం ఎటువైపు పురోగమిస్తున్నాం?

యవ్వనంలోకి అడుగు పెడుతూన్న నేటి యువత ఈ రచనలు చదివి పొందే అనుభూతి ఎలాటిది? ఈ రచనలు వారిని ఏ వైపుకు దారి తీస్తాయి? "మదిర—మదవతి లేందే పార్టీ ఏమిటోయ్?" అనా మనం నేటి యువతకు ఇచ్చే సందేశం!

ఇలాటి రచనల్లో ప్రయోజనం ఏముంది? పైగా ఇది సమాజ నిర్వీర్యతకూ, వినాశనానికి దారి తీసేవి కాదా? ఇది నైతిక పతనం కాదా?—రచనల్లో ఆయా సన్నివేశాలు అవసరమైనా విసర్జించమని కాదు గాని—అలాటి అవసరం లేకపోయినా జొప్పించి—అవే సమాజానికి ప్రతీకలనీ, ప్రతి బింబాలనీ—అట్టే రచనలే సహజత్వానికి దగ్గరవనీ అంటే నే ననగలిగేది ఏం లేదు! విజ్ఞులూ—పత్రికాధిపతులూ ఈ విషయం ఆలోచిస్తే మంచిదేమో? రచయితలు సరేసరి.

—ప్రియబాంధవి